
# టిట్..ఫర్..టాట్



భట్టిప్రోలు విజయలక్ష్మి



రవి, శేఖర్, కృష్ణ ముగ్గురూ ఆరోజు మహా ఆనందంగా నగర సంచారం ఆరంభించారు. ముగ్గురికీ నిన్నటితో ప్రీపబ్లిక్ పరీక్షలు అయిపోయినాయి. వాళ్ళు చదువుతున్న కాలేజీ నగరంలో మంచి పేరు ప్రఖ్యాతులు ఉన్నది. ఆకాలేజీ వారి నియమ నిబంధనల ప్రకారం వాళ్ళు పెట్టే ప్రీ పబ్లిక్‌లో కనీసం 50 శాతం వస్తే కానీ అసలైన యూనివర్శిటీ పరీక్షకు హాల్ టికెట్ ఇవ్వరు. అందుకే అసలు పరీక్షలకంటే ఈ కొసరు పరీక్షలంటేనే ఆకాలేజీ విద్యార్థులందరికీ హడల్. ఆ పరీక్షలు అయిన దాకా విపరీతమైన టెన్షన్. రవి, శేఖర్, కృష్ణ మూగ్గురూ ఫైనల్ బి. కాం., విద్యార్థులు. ఇంకా యూనివర్సిటీ పరీక్షలకి నెలరోజులు టైముండటంతో మూగ్గురూ కాస్త రిలాక్స్ అవుదామని రోడ్డుమీద పడ్డారు. ఆరోజున ఆటవిడుపువారికి.

"ఏం చేద్దాంరా?" అడిగాడు రవి.

"సినిమాకి పోదాం" చెప్పాడు శేఖర్.

"కాదు హోటల్‌కి......" అన్నాడు కృష్ణ.

"రెండూ కాన్సిల్. ఇవాళ క్రొత్త ప్రోగ్రాం వేస్తున్నాం. సినిమానూ వద్దూ, హోటలూ వద్దూ. ముద్దుగుమ్మల వేటే ఎంతో ముద్దు....." అన్నాడు రవి కాల రెగరేస్తూ.

"హుర్రే ......" అరిచి తమ ఆనందాన్ని తెలిపారు కృష్ణ, శేఖర్.

ముగ్గురూ సైకిళ్ళెక్కి లేడీస్ కాలేజీ వైపుకే తిరిగారు.

కాలేజీ వదిలేసి చాలా సేపయినట్లుంది. ఎక్కడా ఆవీధిలో అమ్మాయిల కోలాహలమేలేదు. నిర్మానుష్యంగా ఉన్న కాలేజీ వీధి చూసి నిరాశగా నిట్టూర్చారు ముగ్గురూ.

"ఏం చెయ్యాల్రా ఇప్పుడూ. ఈ చెప్పే అయిడియా. ఏదో ఓ గంట ముందర చెప్పి వుండకూడదూ......." రవిని విసుక్కున్నాడు శేఖర్.


"ఉత్త రోడ్లు కొలవటానికి వచ్చినట్లుంది." అన్నాడు కృష్ణ.

"ఒరేయ్ గుడ్డి వెధవల్లారా! అటు చూడండి. వస్తోంది ఒక చిన్నది....." చూపించాడురవి.

ఎవరో ఒక్క అమ్మాయి పుస్తకాలు మోసుకుంటూ కాలేజీ గేటు దాటుతోంది. బహుశా ఒక్కర్తే ఏలైబ్రరీ పనికో, ప్రాక్టికల్స్ లేటవటంవల్లనో ఉండిపోయింది కాబోలు వచ్చి వచ్చి ఈ ముగ్గురు మరాఠీల పాలిట పడ్డది.

ఆ అమ్మాయిని చూస్తూనే కృష్ణా, శేఖర్ ఇద్దరూ "హుర్రే ........."అని పెద్దగా అరిచారు.

ఆ కేకకి హడలిపోయింది రాజ్యలక్ష్మి. బయటికి రాగానే వీళ్ళు ముగ్గురూ ఎదురయ్యారు. పైగా రోడ్డంతా ఖాళీ. కాసేపు తిరిగిలోపలికి వెళ్ళిపోదామా అను



కుంది. కానీ అప్పటికే ఆలస్యమైంది. ఇంకా ఆలస్యం చేస్తే ఇంట్లో తిడతారే మోననే భయం. ధైర్యం చేసిముందడుగు వేసింది. ముగ్గురూ రాజ్యలక్ష్మి వెనకాలే అల్లరిగా పాటలు పాడుతూ బయల్దేరారు.

“నిలువవే వాలుకనులదానా..........
వయారి బెదరు చూపు దానా
.........”

“... ...! అవి బెదురు ...పులు ...పుం! ...న్మథుని ...గాలు.......”

రాజ్యలక్ష్మి వెనక్కి తిరిగి చూడకుండా చకచకా నడకసాగించింది. పైకి గంభీరంగా ఉన్నా లోపల్లోపల చచ్చే భయంగా ఉందామెకి.

“ఓ హిలోనా ...... భోడ్ కర్ హమ్‌కో.......” అంటూ హిందీ పాట అందుకున్నాడు కృష్ణ.

“దేవి కోపమా ...... శ్రీ దేవి కోపమా.......” రవి. ఇంక ఆగలేక వెనక్కి తిరిగి మిర్రున చూసింది రాజ్యలక్ష్మి.

“హా .......” అంటూ రవి దబ్బున క్రింద పడిపోయాడు.

“ఏమైందిరా .......” అడిగారు కృష్ణా, శేఖర్ కంగారు నటిస్తూ రాజ్యలక్ష్మి వేగంపెంచింది. కానీ ఎంత సేపటికీ బస్ వచ్చే సూచనలూ లేవు. వేరొక మనిషి కన్పించే జాడలూ లేవు. బిక్కు బిక్కుమంటున్న గుండెల్ని అదిమిపెట్టు కొని నడుస్తోంది.

“ఒరేయ్ ఆ మన్మథ బాణాలు, ఆ చూపుల తూపులు తీక్షణంగా ఇక్కడ గుచ్చుకున్నాయిరా!” అంటూ గుండెని చూపించాడు రవి.

“అయ్యో......పాపం......ఇదుగో మిస్. ఇక్కడ మావాడ్ని నీచూపులతో పడేసి అలా పారిపోతావేమిటి?”

అంటూ శేఖర్ గబగబావెళ్ళి రాజ్యలక్ష్మి చేయి ప...న్నాడు.

“ఏయ్, ...మిటీ అల్లరి. వదులు ..... ”భయంగా అరిచింది రాజ్యలక్ష్మి.

“వదలకురా శేఖర్! ఆసుకుమారమైన హస్తాలతో మృదువుగా నాగుండెలమీద రాయించు....” అన్నాడు రవి.





రాజ్యలక్ష్మికి రవి తెల్సు. రవికే రాజ్యలక్ష్మి బాగా తెలియదు. రవి చెల్లెలు లత ఆకాలేజీలోనే సీనియర్ ఇంటర్ చదువుతోంది. రాజ్యలక్ష్మి ఫస్ట్ బియ్యేస్సి. వీళ్ళిద్దరూ కలిసి కాలేజీ యూనివర్సిరీ కోసం ‘భార్యాభర్తల భాగోతం’ అని ఒక నాటకం కూడా వేస్తున్నారు. దాని కోసం రేపు జరగబోయే డ్రెస్ రిహార్సల్ ఏర్పాట్లు చూస్తూ స్టేజీ అలంకరణ చేయిస్తూ ఆలస్యం చేసింది రాజ్యలక్ష్మి. లత ముందరే కాలజీ బస్‌లోనే వెళ్ళిపోయింది. లతకోసం అప్పుడప్పుడు వచ్చే రవిని తేలిగ్గానే గుర్తు పట్టింది రాజ్యలక్ష్మి. కానీ ఏంచేయలేని పరిస్థితి. ఏమైనా అన్నా ముగ్గురూ మీద పడి ఇంకా అల్లరి పెట్టేలా ఉన్నారు.

కనురెప్పల నుంచి జారబోతున్న కన్నీటి బిందువులను బలవంతం మీద ఆపుకుంటూ మౌనంగా నుంచుంది రాజ్యలక్ష్మి. ఆదృశ్యాన్ని మహోదానందంగా చూస్తూ ఆమె చుట్టూ చేరి తప్పట్లు మోగిస్తూ తిరగటం మొదలుపెట్టారు.

ఇంతలో ఏదో సిటీబస్ వచ్చింది. అది తమ యింటివైపుకి పోయే బస్ కాకపోయినప్పటికీ ఉరికి దాన్లోకి ఎక్కేసిం... రాజ్యలక్ష్మి ‘అమ్మయ్య’ అనుకుంటూ...

“అయ్యో..... పిట్ట దొ... నట్లే దొరికి జారిపోయిందిరా.....” ...సంగా అన్నాడు కృష్ణ.

“కష్టే ఫలే.....అన్నారు పెద్ద... వదండి. ఇంకో పిట్ట దొరుకుతుందేమో... కాపేద్దాం.....”అన్నాడు శేఖర్.


తిరిగి ముగ్గురూ సైకిళ్ళెక్కి బ... ల్దేరారు. వీళ్ళు ముగ్గురికీ దరిదా... రోజా ఇదే కాలక్షేపం. ఏరోజూ ఎవర... ఒకర్ని ఏడిపించాల్సిందే. అలా చేయ... రోజు వాళ్ళు దిన చర్యలో ముఖ్యమై... భాగమేదో మిస్ అయినట్లు బాధపడతార...

* * *

ఆరోజు శుక్రవారం. ముగ్గురు స్నే... తులూ సాయంత్రం పార్కు దగ్గిర కలుసుకో... వాలని ముందర్నించే ప్లాన్ చేసుకున్నార...

పార్క్‌లో చాలాసేపు చక్క... కొట్టారు. కనిపించిన చిన్నపిల్లల్ని సైత... వదలకుండా అల్లరిచేశారు. చెట్ల... మ్మలు, పువ్వులు పీకి. మాలితో తి... తిన్నారు. శెనగల బుట్టవాడి దగ్గిర బు... లాక్కుని ఏడిపించారు. అయినా తృ...





శిరలా ముగ్గురికీ.

"శేఖర్ యిలా లాభం లేదురా! ఎవరైనా అమ్మాయిని ఏడిపిస్తేకానీ రాత్రికి నిద్రపట్టదురా....."అన్నాడు రవి.

"రవీ! యిప్పటికే మన అల్లరికి సగం పార్కు ఖాళీ అయింది. ఇంకేం కావాలి." అన్నాడు శేఖర్.

"పదండిరా! పార్క్ అంతా ఇంకో రౌండ్ వేసి వద్దాం......"బయల్దేరదీశాడు కృష్ణ.

ఎక్కువదూరం వెతకనక్కర లేకుండా ఓ పొద వెనక ఒక ప్రేమ జంట కనపడింది వీళ్ళకి. ఆ అమ్మాయి వడిలో ఆ అబ్బాయి తలపెట్టి పడుకొని ఉన్నాడు. ఆ అమ్మాయి తలవంచి తన పెదవుల్ని అతనికి అందిస్తోంది.

ఆనందంగా ముగ్గురూ ముందుకి కదలబోయి పాము కుట్టినట్లుగా ఆగిపోయారు. కారణం ఆ అమ్మాయి లత. రవి చెల్లెలు.

లతని అలా చూసిన రవికి చాలా ఉద్రేకం వచ్చింది. కోపంగా ముందుకు దూకబోతున్న రవిని బలవంతంగా ఆపారు కృష్ణ, శేఖర్.

"ఎందుకురా ఆపుతారు. నన్ను వదలండి. దాన్ని నరికిపోగులు పెడతాను." అన్నాడు రవి.

"ఒరేయ్ ముందర ఇక్కడ్నుంచి అతనెవరో ఏమిటో చూద్దాం. తరువాత అందరం వెళ్ళి వాడ్ని నాలుగు ఉతుకుదాం. సరేనా! ముందు వాళ్ళని బాగా గమనించు." ఆపారు కృష్ణ, శేఖర్.

అయిష్టంగా కూచున్నాడురవి. మధ్యలో రవి లేచిపోకుండా ఉండాలని అటూ ఇటూ అతన్ని పట్టుకుని కూచున్నారు కృష్ణా, శేఖర్.

"అలా చూడకు లతా! నిన్ను చూసి నన్ను నేను కంట్రోలు చేసుకోలేను....." అంటున్నాడు అతను..

"రాజా ఐలవ్ యూ......"అంటోంది లత.

"లతా! నిన్ను చూశాకే జీవించటంలోని ఆనందమేమిటో నాకు అర్థం అయింది." చెప్పాడు రాజా.

"అవును రాజా! నీ ప్రేమని చవిచూశాకే నాకూ అసలు అమర ప్రేమంటే ఏమిటో తెలిసింది." చెప్తోంది లత.

"అమర ప్రేమా! నీ బొంద ప్రేమా! ఇవతలికి రా నీ పళ్ళూడదంతాను."





పళ్ళునూరుతున్నాడు రవి.

"రాజా నువ్వులేందే బ్రతకలేను....."

"లతా నేనూ అంతే....."

రాజులేచి లత మొహం చేతిలోకి తీసుకొని లతని ముద్దుపెట్టుకుంటున్నారు. లత రాజుని ఆపే ప్రయత్నమేమీ చేయటంలేదు. పైగా ఎంతో తన్మయత్వం చెందినట్లు ముఖం పెట్టింది.

"మీ చెల్లెలు మంచి సరసురాలేరోయ్......"కృష్ణ కామెంట్ చేశాడు. శేఖర్ వేళాకోళంగా నవ్వాడు.

రవికి కడుపు మండిపోతోంది. లేద్దామంటే లేవనీయకుండా వీళ్ళు పట్టుకున్నారు. వీళ్ళ తంతు చూస్తూ ఉంటే లత ప్రేమాయణాన్ని ఎంజాయ్ చేయటానికే తనని ఆపినట్లున్నారు. ఎలాగైనా వీళ్ళ పట్టు విడిపించుకొని వెళ్ళి లతను చితకబాదాలనిపించింది రవికి.

పొద వెనకాల రాజూ, లతా గట్టిగా కౌగలించుకుంటున్నారు. లతేమో అంటోంది. రాజు నవ్వుతున్నాడు. రాజేమో అన్నాడు. లత సిగ్గుపడింది.

"వహ్వా...శృంగార నాయకి అంటే లతే....."సర్టిఫికెట్ ఇచ్చాడు శేఖర్.

రాజు చేతులు లతని తడుముతున్నాయి. లత ఆ అనుభూతికి పరవశించినట్లుండిపోయింది. కృష్ణా శేఖర్ ఆ ప్రేమ జంటని కన్నులారా చూస్తూ మధ్యలో ఎప్పుడో అదమరపుగా రవి చేతులు వదిలేశారు. సమయం కనిపెట్టి రవి ఛెంగున గెంతి లత, రాజుల దగ్గరికి వచ్చాడు. అతన్ని చూసి లత, రాజు తెల్లబోయారు, భయపడ్డారు.

"భపసందైన ఆటని పాడుచేశాడు." తిట్టుకున్నారు కృష్ణా, శేఖర్

"వెధవా! ఎన్ని గుండెల్రా నీకు......" అంటూ రాజుమీద కలబడ్డాడు రవి.

"అన్నయ్యా! రాజునేం చేయకు...... నారాజు ఎంతో మంచివాడు. రాజు నాప్రాణం......" లత అరుస్తూ అడ్డుపడింది.


రవి కొట్టిన దెబ్బ బలంగానే తగిలినా చిరునవ్వుతో లేచాడు రాజు. లత వెంటనే "రాజా"అంటూ పోయి తన పైటతో రాజుకంటిని దుమ్ము దులపసాగింది.

"ఒర్నీ ఆవేశం పాడుగానూ చక్కని సినిమా చూస్తుంటే పాడుచేశావ్ కదరా?" తిట్టాడు కృష్ణ.

"అవును కృష్ణా! మీ ఇద్దరికీ మేము చూపించింది చక్కని టికెట్ లేని సినిమా. కానీ మా అన్నయ్యకి మాత్రం అది తలదించుకోవాల్సిన సినిమా. ఎందుకంటే ఆ సినిమాలో నాయిక అతని చెల్లి. అవునా అన్నయ్యా?" అడిగింది వెటకారంగా లత.

"ఇంకా ఏంటే నీపొగరు. యింటికి పదచెప్తా! పార్క్‌లో ఈ రౌడీ వెధవ చేత ముద్దులు పెట్టించుకుంటున్నావని ఇంట్లో అందరికీ చెప్పి తన్నిస్తా...." రంకెలు వేస్తున్నాడు రవి.

"స్టాప్ అన్నయ్యా! ఇప్పటికే చాలా అలసిపోయావ్. నువ్వు రోడ్డుమీద ఒంటరి అమ్మాయిల్ని అల్లరి చేసినప్పుడు లేని తప్పు నేను నాకు నచ్చిన వాడితో నా యిష్టం వచ్చినట్లు......"




"నోర్ముయ్యవే. నన్ను నా స్నేహితులందరి ముందరా నవ్వులపాలు చేశావు గదే! ఇందాకవీళ్ళు నిన్నన్న మాటలకి పొడుచుకు చావాలన్పించింది."

"కరెక్ట్ అన్నయ్యా! సరిగ్గా నాకూ అలానే అన్పించింది ఇవాళ నీగురించి విన్న తర్వాత. కానీ ఆలోచించగా ఇంకోటి అన్పించింది. నువ్వు చేసిన తప్పుకి నేను పొడుచుకు చచ్చి ఏంలాభం? నువ్వు చేసిన తప్పు నువ్వే తెలుసుకొనేలాగా చేయాలనిపించి ఏదో ఇలా...."

"ఏమిటే నేను చేసిన తప్పు పెద్ద?" ముందుకి దూకి లత జడ పట్టుకొని బలంగా వెనక్కి వంచాడు రవి.

"అన్నయ్యా.... అవు, నువ్వు నిన్న మాకాలేజీ గేటు దగ్గర రాజ్యలక్ష్మి అనే అమ్మాయిని ఏడిపించలేదూ!"

లత వేసిన ప్రశ్నకి అప్రయత్నంగానే లత జడమీద రవి పట్టు సడలింది.

"ఆ అమ్మాయి ఇవాళ ప్రొద్దున్న కాలేజీకి వచ్చి ఏడుస్తూ జరిగిన సంగతి నలుగురితో చెప్తుంటే, నా అన్నగారు చేసిన ఘనకార్యానికి నా స్నేహితుల ముందర నవ్వులపాలయింది నేను. ఆ అవమానాన్ని భరించింది నేను. ఆ అవమానం నీకూ జరగాలనీ, అప్పుడే ఆ తప్పుని నువ్వింక మళ్ళీ చేయవనీ అనిపించి నేనూ, రాజా ఆడిన నాటకమిది. ఈ రాజే నిన్న మీరంతా కలిసి ఏడిపించిన రాజ్యలక్ష్మి. రేపటి మా యానివర్సిరీ నాటకంలో నా పార్ట్నర్. రేపు స్టేజీమీద వెయ్యాల్సిన నాటకాన్ని నీకోసం యివాళ పార్కులో వేశాం. డ్రెస్ రిహార్సల్ కాలేజి స్టేజీమీదకన్నా ఇక్కడైతే బాగా రక్తి కడుతుందన్న మా అంచనా తప్పుకాలేదు."చెప్పింది లత.

నిర్ఘాంతపోయాడు రవి. రాజు నవ్వుతూ విగ్, మీసాలూ తీసేసింది. తలవంచుకున్నారు రవీ, కృష్ణా, శేఖర్.

"అన్నయ్యా! మీరు సరదాగా కాలక్షేపం చేయటం కోసం అమ్మాయిల్ని ఏడిపించనక్కరలేదు. మేమూ మీలాగే రక్తమాంసాలున్న మనుషులం. ఇంకా ఎన్ని కాలక్షేపాలు లేవు. తోటి మానవుడిని హింసించి ఆనందించే ఈ ఈవ్ టీజింగ్ మానుకోండి. ఏ అమ్మాయినయినా అకారణంగా ఏడిపించేముందు ఆస్థానంలో మీ చెల్లెవుంటే ఎలా ఉంటుందో ఒక్కసారి ఆలోచించండి. కృష్ణా, శేఖర్, రాజా ప్రక్కన నన్ను చూసి అంత ఆనందించారుకదా! అదే మీ చెల్లివుంటే అంత సరదాగానూ తీసుకోగలరా? యింకోళ్ళని అల్లరిపెట్టి వినోదించటం మానుకోండి. మీ అన్నయ్యలు ఇంత గొప్ప వాళ్ళూ, యింత మంచి వాళ్ళూ అని చెప్పుకునే అవకాశం మీ చెల్లెళ్ళకి యివ్వండి." ఆవేశంగా అందిలత.

ముగ్గురి కన్నుల్లోనూ కన్నీరు తొణికింది.

"సారీ చెల్లెమ్మా......"అంటూ లత చేయి అందుకున్నారు ముగ్గురూ.

"సారీ చెప్పాల్సింది నాకు కాదు అన్నయ్యా! రాజుకి....."అంది లత. తన ప్రయత్నం ఫలించినందుకు ఆనందంగా ఉందామెకు.

"సారీ రాజ్యలక్ష్మిగారూ........ ఇంకెన్నడూ మేము ఈవ్ టీజింగ్ చేయం. ప్రమాణం చేస్తున్నాం........" అన్నారు ముగ్గురూ.

రాజ్యలక్ష్మి కంట్లోనూ కన్నీరు మెరిసింది. ఆ కన్నీరు "థాంక్యూ లతా" అంగి

## వింత పుకారు

ఒక్కొక్కసారి ఒక్కొక్క రకమైన వింత పుకార్లు బయలుదేరుతుంటాయి. మొదట వాటిని అంతగా పట్టించుకోకపోయినా వాటికి లభించే ఆదరణను బట్టి ఇష్టం లేకపోయినా అంతా వాటికి తలొంచుతుంటారు.

కొందరు తమ ఇష్ట దైవాల పేర వారి మహిమలను వర్ణిస్తూ లేఖలు ప్రింటు చేయించి పేర్లు తెలిపిన వారికి పోస్టు చేస్తుంటారు. అవి అందుకొన్న ప్రతివారు వంద కార్డులు ముద్రించి పంపకపోతే అనర్థదాయకం అని రాసి వుంటారు.

కానీ వీటన్నింటికి భిన్నంగా కర్ణాటక రాష్ట్రంలో ఓ వింత పుకారు బయలు దేరి బహు ప్రాచుర్యం పొందింది. గత 88వ సంవత్సరం సోదరులకు తమ సోదరీమణుల తరఫున అనర్థదాయకంగా సంక్రమించిందని-అందుకనిరుగుడుగా పెళ్ళిళ్ళు జరిగి అత్తవారింటికి వెళ్ళిన అక్కా చెల్లెళ్ళు తమ తమ సోదరులకు భుజాలపై కొత్త అంగవస్త్రం కప్పి పూలమాల వేసి తిపి వంటకం తినిపించాలంట.

సోదరులు నలుగురైదుగురు వున్నా అందరిని వరుసగా పీటలపై కూర్చుండబెట్టి అంగవస్త్ర ప్రదానం చేయాలి. ఇది తెలివిచ్చిన జ్యోతిష్కుడు ఏ శుభ ఘడియలో చెప్పాడో గాని ఈ వింత తంతు కర్ణాటక రాష్ట్రంలోనే గాక దాని సరిహద్దున గల మహబూబ్‌నగర్ జిల్లా అంతటా గత సంవత్సరం మాటికి మూడు పాళ్ళుగా అమలు జరిగింది. బట్టల కొట్లోని రంగు వెలసిన అంగవస్త్రాలు అమ్ముడైపోయాయి.

ఈ అంగవస్త్ర ప్రదానం వల్ల ఆ సంవత్సర శుభ ఫలితం పొందిన సోదర సోదరీమణులు పరస్పర అనురాగంతో వుంటారట.

అంగవస్త్ర ప్రదానాన్ని ఇక్కడ సెల్లగప్పడం అంటారు. ఈ సెల్లగప్పడం మాటికి మూడుపాళ్ళుగా జరిగిందంటే ఈ వింత పుకార్లకి ఎంతటి బలం వుందో ఆశ్చర్యం కలుగుతుంది కదూ.

జగన్నాథ రెడ్డి